కర్నూలు | నంద్యాల
వార్త
3 జూన్ 2026 బుధవారం పేజీలు 4

# వెన్నుపోటుకు రెండేళ్ళు.. బుక్‌లెట్ ఆవిష్కరణ

- టిడిపి పాలనపై వైసిపి నేతల విమర్శలు

**నంద్యాల టౌన్, జూన్ 2, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ వైసిపి ఆధ్వర్యంలో రూపొందించిన వెన్నుపోటుకు రెండేళ్ళు పేరుతో ముద్రించిన పోస్టర్ బుక్‌లెట్‌ను వైసిపి కార్యాలయంలో వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేయ శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాష, మాజీ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులకు మూడు బెడ్‌రూముల ఇంటిని ఇస్తామని అమలు చేయలేదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేదని, 2029లో వైసిపి అధికారంలోకి రాగానే మేము నెరవేరుస్తామన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారని, ఇరుదుపొరుగు రాష్ట్రాలో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో అధిక ధరలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం పేరుకే ప్రచారం తప్ప ప్రజలకు పూర్తిస్తాయిలో ఇసుక అందడంలేదని వారు విమర్శించారు. ఈ విషయాలన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ ఆర్ విగ్రహ విధ్వంసం..
# తెరవెనుక అసలు కుట్రదారులు ఎవరు..?

: వైసీపీ అని చెబితే నీ భార్య ఉద్యోగం తీయం ..?
: నీకు స్టేషన్ బెయిల్ ఇస్తాం లేకుంటే ఉద్యోగం పోతుంది..
: జంబులయ్య దంపతులకు పోలీసుల బెదిరింపులు..?

**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిజాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి..! రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ ఈ కేసులో పోలీసుల పాత్ర ఏంటి? కొందరు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగి పోలీసులు స్క్రిప్ట్ ప్లే చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి...**

**నంద్యాల జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి :**
"వైసీపీ అని చెప్పకపోతే నీ భార్య ఉద్యోగం తీసేస్తాం..! ఇదీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్న సత్యం.. జంబులయ్యను, అతని భార్యను పోలీసులు తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. టిడిపి నాయకుల సమక్షంలో భయపెట్టి, బెదిరించి బలవంతంగా వీడియోలు తీయించారనే చర్చ జోరందుకుంది. ప్రజలను నమ్మించేందుకు ఈ డ్రామా ఆడారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు టిడిపి నాయకులు జంబులయ్యను రెచ్చగొట్టి వైసీపీలో నీకు అన్యాయం జరిగింది టిడిపిలో న్యాయం జరగాలంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయాలని రెచ్చగొట్టి దాడి చేసే విధంగా ప్రేరేపించడం వలన ఈ సంఘటన జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ కీలకమైన ప్రశ్నలు కొన్ని తలెత్తుతున్నాయి. విగ్రహం ధ్వంసం చేసిన తర్వాత జంబులయ్య ఫోన్ కాల్ డేటా ఎందుకు బయటపెట్టడం లేదు..? ఘటన జరిగిన వెంటనే జంబులయ్య ఫోన్ లో ఎవరితో మాట్లాడాడు..? ఆ కాల్ లిస్ట్ తీస్తే అసలు సూత్రధారులు ఎవరో బయటపడటం ఖాయం. పోలీసుల తీరుపై విమర్శలు.. కనీసం ప్రాథమిక విచారణ కూడా పూర్తి కాకుండానే.. నిందితుడు వైసీపీ వ్యక్తి అంటూ పోలీసు అధికారులు మీడియా ముందు ప్రెస్ మీట్ పెట్టి స్టేట్మెంట్ ఇవ్వడం వెనుక ఉన్న మర్మమేంటి? పోలీసుల ఈ తొందరపాటులోనే పెద్ద కుట్ర దాగి ఉందనే విషయం సామాన్య ప్రజలకు సైతం అర్థమైపోతోంది. విచారణ జరపకుండానే ముందే వైసీపీ అని ముద్ర వేయడం వెనుక ఉన్న పొలిటికల్ బాసులు ఎవరు? ఈ మొత్తం వ్యవహారం చూస్తుంటే.. ఒక పథకం ప్రకారం ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టేందుకు, క్షేత్రస్థాయిలో కుట్రలు పన్నారనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. మరి జంబులయ్య కాల్ డేటాను పోలీసులు సీజ్ చేశారా? నిష్పక్షపాతంగా విచారణ జరుపుతారా? లేదా.. అనేది చూడాలి.

# డ్రిప్ ఇరిగేషన్ ద్వారా.. నీటి పొదుపు : కలెక్టర్

: జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టండి
: పండ్ల తోటలన్నింటినీ డ్రిప్ సేద్యం కిందకు తీసుకు వచ్చే విధంగా .. చర్యలు చేపట్టండి



**కర్నూలు అర్బన్, జూన్ 2 ప్రభాతవార్త**
జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తొలిసాపురం గ్రామంలో గోవర్ధన్ రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ విధానం, అంతర పంటల సాగు వివరాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలోని వివిధ భాగాల వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్క్రీన్ ఫిల్టర్, వాల్వులు, హెడ్ కంట్రోల్ యూనిట్ (హెచ్‌సీయూ) వంటి పరికరాల ప్రాముఖ్యతతో పాటు, డ్రిప్ ద్వారా ఎరువుల పంపిణీ చేసే ఫెర్టిగేషన్ విధానంపై రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాలానుగుణ పంటలతో పాటు దీర్ఘకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా మామిడి, జామ, నిమ్మ తదితర దీర్ఘకాలిక తోటల పంటలన్నింటిలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో 8,260 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేశామని, ఈ ఏడాది 10,000 హెక్టార్లలో నిర్దేశించిన డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, ఉద్యాన శాఖ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఏపీఎంఐపీ ఏపిడి ఫిరోజ్, కర్నూలు తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం.. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



**ఆదోని జూన్ 2 ప్రభాతవార్త :**
ఆదోనిలో ఘనంగా ఆశా వర్కర్ల డే ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హాజరయ్యారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మన లక్ష్యమన్న ఎమ్మెల్యే పేర్కొన్నారు ఆదోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అందరూ సమన్వయంతో ముందంజలో ఉండాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పిలుపునిచ్చారు. మంగళవారం ఆశా వర్కర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానికంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలను, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. వైద్య సేవల్లో ఏ చిన్న సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించడానికి తమవంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో డీఎంహెచ్వో కామేశ్వర ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్వో సత్యవతి, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎమ్ లు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# ఆర్చరీ విజేతలకు అభినందన

- భవిష్యత్తులోను రాణించాలని ఆకాంక్ష..
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు విద్య, జూన్ 2, ప్రభాతవార్త:**
నేడు విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ఎస్పీ విక్రాత్ పాటిల్ సూచించారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటి (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జరిగిన అర్చరీ జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎస్పీ అభినందించారు. పోటీలో ఆరుగులు గోల్డ్‌మెడల్ సాధించగా, 9 మంది సిల్వర్, ఏడుగురు బ్రౌంజ్ సాధించారు. విజేతలైన క్రీడాకారులకు సోమవారం జిల్లా ఎస్పీ విక్రాత్ పాటిల్ తన ఛాంబర్‌లో మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యసాధనతోనే క్రీడల్లో రాణిస్తారని క్రీడల్లోను ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చరీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగ రత్నమయ్య కోచ్ వంశీ కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాని, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# కుల వివక్షకు తావులేకుండా.. సమాజ నిర్మాణానికి.. కృషి చేయాలి

: ప్రజల పట్ల సహానుభూతితో స్పందించి పిటిషన్లను సకాలంలో పరిష్కరించాలి
: ఎస్సీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై.. సమన్వయంతో పనిచేయాలి
: అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రతిపాదన
: ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్..




**నంద్యాల, జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి :**
షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, కుల వివక్ష నిర్మూలన మరియు ఎస్సీ/ఎస్టీ చట్టాల సమర్థ అమలుపై అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. ప్రజల సమస్యల పట్ల సహానుభూతితో స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను సకాలంలో పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం, పీసీఆర్ యాక్ట్ అమలు, భూ సమస్యలు, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆర్డీఓలు, డీఎస్పీలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎస్. చిన్న రాముడు, కమిషన్ సభ్యులు మేకల భిక్షం, డా. పి. గౌతం రాజు, డీఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కుల వివక్ష వివిధ రూపాల్లో కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చొరవతో పనిచేయాలని సూచించారు. ప్రజల పట్ల సానుభూతి, సేవాభావం అధికారుల్లో ఉండాలని, "రేపటి పని ఈరోజే చేయి ఈరోజు పని ఇప్పుడే చేయి" అనే సూత్రంతో విధులు నిర్వర్తించాలని కోరారు. నంద్యాల, కర్నూలు జిల్లాలను అట్రాసిటీ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఈ ప్రాంతంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వేగంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఖిఖిజిల్లాలో మొత్తం 61 పిటిషన్లు అందగా, వాటిలో ఎస్సీ కమిషన్ కార్యదర్శికి 2, జిల్లా కలెక్టర్‌కు 47, జిల్లా ఎస్పీకి 11, నంద్యాల ఆర్డీఓకు 1 పిటిషన్ చొప్పున అందినట్లు తెలిపారు. అందిన పిటిషన్లలో కేవలం 11 కేసులకు మాత్రమే యాక్షన్ టేకెన్ రిపోర్టులు సమర్పించబడగా, మిగిలిన కేసులకు సంబంధించిన నివేదికలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. కమిషన్ నుంచి వచ్చిన ప్రతి నోటీసుకు సకాలంలో స్పందించి ఏటీఆర్‌లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అట్రాసిటీలు కేవలం కుల వివక్ష రూపంలోనే కాకుండా భూమి, ఆర్థిక మోసాలు, సేవా సంబంధిత అంశాల్లో కూడా జరుగుతున్నాయని తెలిపారు. తప్పుడు కేసులు, వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు కమిషన్ తరఫున ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను గ్రామాలకు పంపనున్నట్లు వెల్లడించారు.

# మున్సిపల్ షాపులకు వేలం పాటలు నిర్వహించండి

- షాపుల ఎదుట అక్రమణలు తొలగించాలి
- మొండి బకాయిలు చెల్లించకపోతే సీజ్ చేయండి
- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు మున్సిపల్, జూన్ 2, ప్రభాతవార్త:**
నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న దుకాణాలకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రెవిన్యూ విభాగ అధికారులతో కలిసి పెద్దమార్కెట్ కొండారెడ్డి బురుజు, కంట్రోల్ రూం, మద్దూర్ నగర్, వినాయక ఘాట్, గాంధీనగర్, సీ క్యాంపు ప్రాంతాల్లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను పరిశీలించారు. 25 సంవత్సరాల లీజు కాలం పూర్తి అయిన మున్సిపల్ షాపులకు వెంటనే వేలం పాటలు నిర్వహించాలని కమిషనర్ అదేశించారు. లీజుదారులు రహదారులను అక్రమించి చేపట్టిన నిర్మానాలు ఇతర అక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సమన్వంతో తొలగించాలని సూచించారు. దీర్ఘకాలంగా అద్దె బకాయిలు చెల్లించని లీజుదారుల షాపులను సీజ్‌చేయాలని అదేశించారు. 25 సంవత్సరాలు లీజుకాలం ముగిసిన అనంతరం వేలం పాటల నిర్వహణలో జాప్యం జరిగిన నేపధ్యంలో అదనంగా షాపులను వినియోగించిన కాలానికి సంబంధించిన అద్దెను కూడ వసూలుచేయాలని స్పష్టం చేశారు. వేలం పాట షాపులు కేటాయించుకున్నప్పటికి వాటిని స్వాధీనం చేసుకోకుండా అద్దెలు చెల్లించకుండా ఉన్న లీజుదారులకు నోటీసులు జారీచేసి తిరిగి వేలం పాట నిర్వహించాలని అదేశించారు. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణతో పాటు ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐవోలు తదితరులు పాల్గొన్నారు.






# రిజిస్టర్ నెంబర్ మార్చిన బస్సుకు.. జరిమానా..!

: మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్




**డోన్ జూన్ 2 ప్రభాతవార్త :**
రిజిస్టర్ నెంబర్ మార్చి అక్రమంగా మరో నెంబర్ చేర్చి అక్రమంగా తిప్పుతున్న వాహనంపై 5 లక్షల 77 వేల నలభై రూపాయలు జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు మంగళవారం సాధారణ తనిఖీల్లో భాగంగా డోన్ పట్టణానికి చెందిన వెంకట సాయి ట్రావెల్స్ బస్సును ఆపి తనిఖీ చేయగా బస్సుపై నెంబర్ ప్లేట్ కు బదులుగా స్టిక్కర్కు అతికించిన నెంబర్ ఉన్నట్లు గుర్తించి బస్సు నెంబర్ పై అనుమానం రావడంతో వాహన పత్రాలను పరిశీలించగా అవి సక్రమంగా ఉన్నట్లు తేలింది అయితే స్టికర్ కింద మరొక రిజిస్ట్రేషన్ నెంబర్ ఉన్నట్లు అనుమానం కలగడంతో బస్సు చార్సి నెంబర్ను పరిశీలించగా ఆ బస్సు అసలు రిజిస్ట్రేషన్ నెంబర్ ఒకటి స్టిక్కర్ పైన ఉన్న నెంబర్ మరొకటిగా గుర్తించడమైనది అన్నారు ఈ బస్సు పై ఆగస్టు 13 2025 నాటికి కడప జిల్లాలో నాలుగు లక్షల 14వేల 250 రూపాయలు జరిమాన బకాయి ఉన్నట్లు గుర్తించడం జరిగింది సదరు జరిమానాలను చెల్లించకుండా బస్సు రిజిస్ట్రేషన్ నెంబర్ను మార్చి అక్రమంగా నడుపుతున్నట్లు గుర్తించినందుకు మోటార్ వాహన చట్టం ప్రకారం ప్రకారం జరిమానా విధించినట్లు మోటార్ క్రాంతి కుమార్ తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేత



**ఆళ్లగడ్డ, జూన్ 2, ప్రభాతవార్త:**
సీఎం సహాయక నిధి కింద సీఎం నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ టీడీపీ సీనియర్ నాయకులు భార్గవ్‌రాం మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో బాధితకుటుంబాలకు అందజేశారు. ఆళ్లగడ్డ తాలూకలోని బాధితులకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్‌రాం, సీఎం నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓవర్ లోడ్ సాకుతో అవినీతిని దాస్తారా..?

- ప్రజాధనం రూ.లక్షల్లో బుగ్గిపాలు
- రోడ్డు వేసిన కొద్ది రోజులకే తేలిపోయిన రోడ్డు గుట్టు
- తారు దొరకట్లేదు... లోడ్ ఎక్కువైంది
- కాంట్రాక్టర్‌ను వెనుకేసుకొస్తూ అర్ అండ్ బి అధికారుల వింత తర్కం

**తుగ్గలి, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రజా ధనంతో నిర్మించే రహదారులు కాంట్రాక్టర్ల పాలిట కామదేవునిగా అధికారుల పాలిట కమీషన్ల వనరుగా మారుతున్నాయనే దానికి జొన్నగిరి నుండి తుగ్గలి వరకు నూతనంగా చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తికాకముందే అతుకుల బొంతగా మారిపోయాయి. దీనికి ఈ రోడ్డే నిలువెత్తు సాక్ష్యం. జొన్నగిరి నుండి తుగ్గలి వరకు ఇటీవల రూ.లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తులు అడుగుఅడుగునా అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్సుగా మారాయి. పనులు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ లోపించడంతో ఈ రహదారి వేసిన కొద్ది రోజులకే అధ్వాన్నంగా తయారైంది.

**నాణ్యత శూన్యం...ఫినిసింగ్ మృగ్యం :** జొన్నగిరి విధ్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో వేసిన నూతన రోడ్డును చూస్తే అక్కడ అసలు ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కనీసం ఫినిసింగ్ కూడా లేకుండా ఉప సర్పంచ్ నెల్లూరప్ప పొలం మలుపు వద్ద రోడ్డు వేసినా కొద్ది రోజులకే తారు సరిగ్గా అతుక్కోక గుంతలు తేలి గులకరాళ్ళు విడిపోయి వాహానాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాహానాదారులు వాపోతున్నారు. కాంట్రాక్టర్ పూర్తిగా నిభంధనలకు విరుద్ధంగా తక్కువ మోతాదులో తారువాడి మట్టి మిశ్రమంతో పనులు కానిచ్చేశారని దీనికి అధికారుల కనుసైగలు, ఆశీస్సులు మెండుగా ఉన్నాయని స్తానికులు, వాహానాదారులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**అవినీతిని కప్పిపుచ్చే ఓవర్‌లోడ్....డ్రామా :** రోడ్డు వేసినా కొద్ది రోజులకే ధ్వంసమవడే కాకుండా..ఎర్రమన్న గుట్ట వద్ద పనులను సగంలోనే నిలిపి వేయడంపై అర్ అండ్ బి అధికారులను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని సమర్థిస్తూ వింత వాదనను తెరపైకి తెచ్చారు. రోడ్డు నాణ్యత బాగుంది..పరిమితికి మించి ఓవర్ లోడ్ లారీలు తిరగడం వల్లే రోడ్డు దెబ్బతింటుందని, ముందు ఓవర్ లోడ్ వాహానాలు ఆపివేయాలని ఆయన తెలిపారు. ఇక ఎర్రమన్న గుట్ట వద్ద తారు లభ్యత లేక పోవడం వలన పనులు ఆగిపోయాయని, త్వరలోనే ఆగిపోయిన పనులను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అయితే ఈ వివరణపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఒక రోడ్డును డిజైన్ చేసేటప్పుడు ఆ రహాదారిపై తిరిగే భారీ వాహానాల సామర్థ్యాన్ని లెక్కించకుండానే పనులు మంజూరు చేస్తారా..? అని సాంకేతిక నిపుణులు వాహానాదారులు, ప్రజలు సైతం ప్రశ్నిస్తున్నారు. రోడ్డు దెబ్బ తినడానికి ఓవర్‌లోడ్ కారణమైతే.. పనులు పర్యవేక్షించాల్సిన తనిఖీ చేయాల్సిన విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నట్లు. తారు లభ్యత లేనప్పుడు పనుల టెండర్లు ఎందుకు దక్కించుకున్నట్లు...? ఇవన్నీ కాంట్రాక్టర్ చేసిన తప్పులను దోపిడిని కప్పిపుచ్చడానికి అధికారులు ఆడుతున్న నాటకాలని స్పష్టమవుతోందని స్తానికులు, వాహనాదారులు, పలువురు అంటున్నారు.



## ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్



**తుగ్గలి, జూన్ 2, ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శిగా తుగ్గలి మండలం రామకొండ వెంకటేష్ మాదిగ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాలతో పాటు నూతన జాతీయ కమిటీలను ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసిరిపాటి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. నూతన కమిటీలో ఎంపికైన నాయకులు తమ భాధ్యతలను స్వీకరించి దళిత జాతి ఉద్యమం కోసం మాదిగ హాక్కుల పోరాటం ఉధృతంగా పని చేయాలని సూచించారు.

## రాయలసీమ యూనివర్శిటిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

– ఏజీ ఆడిట్‌ను నిష్పక్షపాతంగా జరిపించాలి – ఏఐఎస్ఎఫ్ రా ష్ట్ర అధ్యక్షులు జి వలరాజు



**కర్నూలు విద్య, జూన్ 2, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు వలయంగా రాయలసీమ యూనివరి ్శటి రిజిస్ట్రార్‌ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి వలరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఉన్నత విద్యాశాఖ అధికారులకు వివరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివరి ్శటి రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నిత్యం వివాదాలకు నిలయంగా మారారని ఆరోపించారు. ప్రభుత్వాలు యూనివర్శిటికి కేటాయించిన నిధులను ఇతర ఖాతాల్లోకి మళ్లించుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. యూనివర్శిటి ఖజానాను మరమ ్మత్తులు పనుల పేరుతో ఖాళీచేసి పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రిజిస్ట్రార్ బిఈడి కళాశాలల యాజమాన్యాలతో చీకటి ఒప్పందాలు కుదురు ్చకొని బిఈడీ కళాశాలల్లో జరగాల్సిన అనుమతులకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను యూనివర్శిటిలో జరపడం జరుగుతుందని తద్వారా బిల్డింగ్ లేని కళాశాలల యొక్క యాజమాన్యాల మేలును తలపించడం కోసమే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉన్నత విద్యాశాఖా ఉన్నతాధికారులు స్పందించి రాయలసీమ యూనిరి ్శటిలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్, నాయకులు అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల్లో అక్షరాస్యతను పెంచడమే గోటు విలేజ్ లక్ష్యం

– ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు



**ఆళ్లగడ్డ, జూన్ 2, ప్రభాతవార్త:** మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్‌ని తగ్గించి విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా ఎమా ్మర్పీఎస్ ఆధ్వర్యంలో మే 25 నుండి జూలై 5 వరకు 40 రోజుల పాటు గోటు విలేజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఆళ్లగడ్డ తాలూక ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 30 సంవత ్సరాల సుదీర్ఘపోరాటం ద్వారా సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలితం మాదిగ ప్రజలు సంపూర్ణంగా అందుకునేందుకు గోటు విలేజ్ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగలకు విద్యయొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షరాస్యతను పెంపొందించడం కోసం ప్రతిగ్రామంలో చైతన్య సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూలై 7న మాదిగ జాతి పండుగగా ఎమ్మార్పీఎస్ జెండా పండుగచేసుకోవాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దర్గయ్య మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు బుచ్చర్ల నరసింహులు మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బేనర్జీ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కోళ్ల కళ్యాణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి కేపీ ఓబులేసు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా సీనియర్ నాయకులు మేకల దస్తగిరి, ఎంఈఎఫ్ తిరుపతయ్య మాదిగ, సంజీవ మాదిగ, తాలూకలోని అన్ని మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌కు చెందిన బల్కర్ లారీ బోల్తా...

– తప్పిన ప్రమాదం – డ్రైవర్ సురక్షితం

**గడివేముల, జూన్ 2, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి సిమెంట్ లోడు కోసం వెళ్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన బల్కర్ లారీ గడిగరేవుల చిందుకూరు మధ్యలో సైడ్‌కు వాలింది. మంగళవారంనాడు వేకువజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి బల్కర్ లారీకి ఈ ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ తెలిపారు.



## ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్..



**నంద్యాల, జూన్ 02, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించబడిన ఫిర్యాదులపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి అర్జీదారులు సమ్మ నాగేశ్వరరావు, కొల్లి కోటేశ్వరావు, వడ్డే తిమ్మక్క, ఆర్.వి. సుబ్బారావులతో టెలిఫోన్ ద్వారా ప్రత్యక్షంగా మాట్లాడారు. ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత మరియు ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ ఆక్రమణలు, రికార్డ్ ఆఫ్ రైట్స్ ) నమోదు లోపాలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ పెన్షన్, వాగు పోరంబోకు భూముల ఆక్రమణ తదితర అంశాలపై అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని అర్జీదారుల నుంచే నేరుగా తెలుసుకున్నారు. భూ ఆక్రమణ ఫిర్యాదుకు సంబంధించి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ద్వారా స్థల సర్వే నిర్వహించి హద్దులు, కొలతలు చూపించడంతో సమస్య పరిష్కారమైందని అర్జీదారు తెలిపారు. సంబంధిత అధికారుల చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ పెన్షన్ అంశంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత లేకపోవడంతో పెన్షన్ మంజూరు సాధ్యం కాదని అధికారులు స్పష్టంగా వివరించినట్లు అర్జీదారు పేర్కొన్నారు. వాగు పోరంబోకు భూమి ఆక్రమణ ఫిర్యాదులో సంబంధిత భూమిపై ఆన్‌లైన్ పట్టాదారు/ఎంజాయర్ అప్‌డేషన్ సాధ్యం కాదని అధికారులు తెలియజేసినట్లు అర్జీదారు వివరించారు. అలాగే రికార్డ్ ఆఫ్ రైట్స్ ) కేసుకు సంబంధించి తహసీల్దార్ స్థాయిలో విచారణ నిర్వహించి ఉత్తర్వులు జారీ చేసినట్లు, ఆ ఉత్తర్వులపై అసంతృప్తి ఉంటే ఆర్‌డీఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును నిర్దేశిత కాలపరిమితిలో నాణ్యమైన పరిష్కారంతో ముగించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కార ప్రక్రియలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి మరియు అర్జీదారుల సంతృప్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇటువంటి ప్రత్యక్ష ఫీడ్‌బ్యాక్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు

## అనారోగ్యంతో బాధపడుతూ యువకుడు ఆత్మహత్య



**ఆదోని క్రైమ్, జూన్ 2, ప్రభాతవార్త :** ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రాంతి నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న ఎరుకల సురేష్ (33) అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, సురేష్ కొంతకాలంగా థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నాడు. అనారోగ్యాన్ని తట్టుకోలేక మంగళవారం తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదం చోటుచేసుకుంది . మృతుడు భార్యతో పాటు ఇద్దరు చిన్నారులను పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## కిసోరివికాసం సమ్మర్ సెషన్స్ పై అవగాహన



**ఆత్మకూరు, జూన్ 2, ప్రభాతవార్త :** మంగళవారం పట్టణంలోని అర్బన్ పీహెచ్ సి లో ఆశ డే సందర్భంగా సీడీపీఓ కోటేశ్వరి ఆశ వర్కర్స్ కు టీనేజ్ ప్రెగ్నెన్సీ , బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో సీడీపీఓ కోటేశ్వరి మాట్లాడుతూ స్కూల్ డ్రాపౌట్ పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలి, 18 సం లు నిండకుండా వివాహాలు చేయడం వలన పిల్లల శారీరక, మానసిక అనారోగ్యం కలగడమే కాకుండా, రక్త హీనత కు గురిఅవుతారని ,బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవడం మన అందరి బాధ్యత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్స్ కలిసి ప్రజలకు అవగాహన కలిపించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పీహెచ్ సి డాక్టర్ మారుఫ్ ఆషియా హెల్త్ సూపర్వైజర్స్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు , ఆశ వర్కర్స్,లు అంగన్వాడీ టీచర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు అండగా ఆకుల సలాం భాష



**ఆత్మకూరు, జూన్ 2, ప్రభాతవార్త :** ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలు చీకట్లో ఎంతోమంది మగ్గిపోతున్నారు సమాజసేవ కోసం పాటుపడుతూ నిరుపేదలకు అండగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పేదరికంలో నలుగుతున్న కుటుంబాలకు ఆదర్శ సేవకుడిగా ఆత్మకూరు పట్టణంలో రియల్ ఎస్టేట్ ప్రముఖ వ్యాపారి ఆకుల సలాం భాష మరోసారి తన మానవత్వాన్ని చాటుకొని నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు మంగళవారం పట్టణంలోని సిద్ధపల్లె రస్తాలో నివాస ముంటున్న మైనార్టీ మహిళా అమ్మాయి వివాహ వేడుకలకు నిరుపేద కుటుంబానికి, రూ" 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు కుటుంబానికి కావలసిన నిత్యవసర సరుకులు అందజేయడంతో పలువురు మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు సామాజిక సేవలో రియల్ ఎస్టేట్ ప్రముఖ వ్యాపారి ఆకుల సలాం భాష తన మానవత్వ అని చాటుకుని నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తమ సేవలు ఉంటాయని ఆకుల సలాం భాష నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించారు

## భోజనపథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**గోనెగండ్ల, జూన్ 2, ప్రభాతవార్త :** పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నభోజనం తయారీలో వంట ఏజెన్సీలు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంఈవో నీలంకఠ కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంఆర్‌సీ భవనం మండలంలోని వంట ఏజెన్సీల నిర్వాహకులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ భోజన పథకం అమలులో నాణ్యత పాటించిక పోతే కఠిన చర్యలు తప్పవని ఎంఈవో అన్నారు. భోజనం పథకం అమలు విధానము,అహార నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, విద్యార్థులకు పోషకాహారం అందించడంలో తీసుకోవాలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంఈవో కార్యాలయం సిబ్బంది ఉపాధ్యాయులు, మండలంలోని పలు పాఠశాలలోని వంట ఏజెన్సీలు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఆడపిల్లకు వ్యాక్సిన్ వేయించాలి



**డోన్, జూన్ 2, ప్రభాతవార్త :** 14 సంవత్సరాల వయసు లోపల ఉన్న ప్రతి ఆడపిల్లకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ షాలిమా కాతుల్ మంగళవారం అర్బన్ సెంటర్లో 14 సంవత్సరాల లోపల ఉన్న ఆడపిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు ఏ విధంగా వేస్తారో పోలియో రాకుండా జాగ్రత్తల కోసం పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అదేవిధంగా ప్రభుత్వ అభిప్రాయం మేరకు ప్రభుత్వం నిబంధనలతో హెల్త్ అర్బన్ సెంటర్లలో 14 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఆడపిల్లకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు సెంటర్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మహిళలకు చెకప్ చేయడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు అదేవిధంగా వ్యాక్సిన్ వల్ల రాబోయే రోజుల్లో ఆడపిల్లకు గర్భశయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే వ్యాక్సిన్ వేయించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా వ్యాక్సిన్ వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పెళ్లయిన తర్వాత గర్భాశయంలో ఎటువంటి సమస్య రాకుండా క్యాన్సర్ వ్యాధులు రాకుండా నిరోధించడం కొరకే వ్యాక్సిన్ అని తెలిపారు తల్లిదండ్రులు తప్పకుండా 14 సంవత్సరాల నిండిన మహిళలకు వ్యాక్షన్ వేయించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సునీత చంద్రకళ సూపర్వైజర్ వన్నూరు భాష ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను స్మరించుకోవడం సంతోషం



**డోన్, జూన్ 2, ప్రభాతవార్త :** తల్లిదండ్రులను స్మరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానం చేయడం ఒక గొప్ప వరమని వడ్డే లక్ష్మన్న అన్నారు మంగళవారం తన తండ్రి 9వ వర్ధంతి సందర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు ప్రజలకు అన్నదానం చేపట్టారు ప్రతి సంవత్సరం తన తండ్రి జ్ఞాపకార్థం పేదలకు తన వంతు సహాకారం అందిస్తారని లక్ష్మన్న తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఈశ్వర్ సోడా షాపుపై ఆహార భద్రత అధికారుల తనిఖీలు



**కర్నూలు అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని మాధవీనగర్ ప్రాంతంలో ఉన్న ఈశ్వర్ సోడా, కూల్ డ్రింక్స్ షాపులో ఆహార భద్రత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్)లో అందిన ఫిర్యాదు మేరకు కర్నూలు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా విక్రయానికి ఉంచిన నన్నారి సాఫ్ట్ డ్రింక్ బాటిళ్ల నుంచి ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ నమూనాను సేకరించి పరీక్షల కోసం పంపించారు. అదేవిధంగా, గడువు ముగిసిన 200 మిల్లీ లీటర్ల సామర్థం గల 24 థమ్స్ అప్ కూల్‌డ్రింక్ బాటిళ్లను గుర్తించారు. ఈ బాటిళ్ల గడువు 2025 అక్టోబర్ 5న ముగిసినట్లు అధికారులు తెలిపారు. గడువు ముగిసిన కూల్‌డ్రింక్ బాటిళ్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్న అధికారులు, సంబంధిత వ్యాపారిపై కేసు నమోదు చేసి కర్నూలు జాయింట్ కలెక్టర్ న్యాయస్థానంలో దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గడువు ముగిసిన ఆహార, పానీయ ఉత్పత్తులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత శాఖ అధికారులు హెచ్చరించారు.

## మన నగరం మన బాధ్యత కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్, జూన్ 2, ప్రభాతవార్త :** కర్నూలు నియోజకవర్గంలోని 14వ వార్డు బుధవారపేటలో మన నగరం మన బాధ్యతఖి కార్యక్రమం 25వ రోజు కొనసాగింది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా ఆదేశాల మేరకు టీడీపీ నగర అధ్యక్షులు కొరకంచి రవి నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14వ వార్డు ఇంచార్జి సయ్యద్ అబ్బాస్, బూత్ ఇంచార్జిలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని నమోదు చేశారు. కొరకంచి రవి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.

## లైసెన్స్ లేకుండా నర్సరీని నడిపితే కేసులు నమోదు చేస్తాం



**గోనెగండ్ల, జూన్ 2, ప్రభాతవార్త :** నర్సరీలను ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు ఉద్యానవన శాఖ అధికారిని శ్రీవాణి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కూరగాయాల నర్సరీలను పరిశీలించారు. నర్సరీల యజమానులతో మాట్లాడారు. వారు వాడే ఎరువులు, విత్తనాలు, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు చీడ పీడ లేని నాణ్యమైన కూరగాయా నారు అందించాలని కోరారు. అలాగే నారు కొన్న ప్రతి రైతుకు బిల్లు అందించాలని నర్సరీ యజామనికి సూచించారు. 2010 నర్సరీ చట్టం ప్రకారం నర్సరీ యజమానులు తప్పని సరిగా లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గోనెగండ్లలోని నర్సరీలకు లైసెన్స్‌లు ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా నర్సరీనుల నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు..

: ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య ..



**పత్తికొండ, జూన్ 2, ప్రభాతవార్త :** చేసి రాత్రింబవళ్లు ప్రజలకు రవాణా సేవలు అందిస్తున్న ఆటో కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.క్రిష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులపై జరుగుతున్న అక్రమ చలానాలు, పోలీసు వేధింపులను వెంటనే అరికట్టాలి. పత్తికొండ, గుత్తి ప్రాంతాలలో ఆటో కార్మికుల కోసం ప్రత్యేక ఆటో స్టాండ్‌లను ఏర్పాటు చేయాలి. అర్హులైన ఆటో కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి.ప్రమాద వశాత్తూ ఏదైనా జరిగితే ఆటో కార్మికుల కుటుంబాలకు పూర్తి బీమా సౌకర్యం కల్పించాలి. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్ పత్తికొండ గుత్తి రూట్ ఆటో యూనియన్ కార్మికులు చంద్రశేఖర్ రెడ్డి, సూరి, తిమ్మప్ప, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు గౌరవాన్ని పున:రుద్ధరించే దిశగా రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ..

**– రైతులు పాసు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి – రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**




**దేవనకొండ, జూన్ 02, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం రైతు గౌరవాన్ని పున:రుద్ధరించే దిశగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో 744 రాజముద్రతో కూడిన రైతు పాసు పుస్తకాలను ఆమె చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డిపాల్గొని రైతులకు పాసు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పాసు పుస్తకాలపై తమ ఫోటోలను ముద్రించి వ్యక్తిగత ప్రచారానికి వేదికగా మార్చడం దురదృష్టకరమని విమర్శించారు. రైతుల ఆస్తులు, హక్కులకు సంబంధించిన పత్రాలపై రాజకీయ ప్రచారం చేయడం రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం పలు సంస్కరణలు చేపట్టామని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను అందిస్తున్నామన్నారు. రైతుల పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరించారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే దేవనకొండ మండలంలో సాగునీటి సౌకర్యాలు, తాగునీటి సమస్యల పరిష్కారం, రైతుల అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, తహసీల్దార్ రామేశ్వరరెడ్డి, రీ సర్వే డీటీ అమీనబేగం, వీఆర్వో జాకీర్ పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కదిలిన మండిగి పంచాయతీ యంత్రాంగం

**– పూడికతీత పనులు చేపట్టిన అధికారులు**



**ఆదోనిటౌన్, జూన్ 02, ప్రభాతవార్త;** గత పది రోజుల క్రితం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండిగిరి పంచాయతీ పరిధిలోని ఆవుదూడ వంక పూడిక, కలుషిత నీరు సరఫరా, డ్రైనేజీలలో పూడిక మొదలైన సమస్యలను బీజేపీ నాయకులు వెల్లాల మధుసూదన్‌శర్మ, శాంతి ఎస్టేట్ కాలనీ యువకులతో కలిసి సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు మంగళవారం నుంచి పంచాయతీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సమస్యను తీవ్రతను గుర్తించి పరిష్కారం చేయాలని డీఎల్‌పీఓ తిమ్మక్క, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులను కోరారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయించారు. ఆవుదూడ వంక పూడికతీత పనులను ప్రారంభించారు. సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే పార్థసారథి, అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కొన్ని రోజులు ఆలస్యం చేసిన వంక మూలంగా నష్టం జరగకముందే స్పందించిన డీఎల్‌పీవో తిమ్మక్క, అధికారులకు వెల్లాల మధుసూదనశర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేష్, గాదిలింగ, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

**– డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య**




**హాలహర్వి, జూన్ 02, ప్రభాతవార్త;** గ్రామాల్లో భూ సమస్యలు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. మండల పరిధిలోని శ్రీధర్‌హాల్ గ్రామంలో మంగళవారం రీ సర్వే పట్టా ఆరు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌హాల్ గ్రామంలో రీ సర్వే పూర్తి కావడంతో రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, ప్రభుత్వ స్వాధీనంలోనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ సుధాకర్, వీఆర్వో లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేద్దాం

**– టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి**



**హాలహర్వి, జూన్ 02, ప్రభాతవార్త;** వర్గ విభేదాలు లేకుండా పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసిగట్టుగా పని చేయాలని టీడీపీ మండల కన్వీనర్ శ్రీధర్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా కొంతమంది టీడీపీలో వర్గ విభేదాలు ఉన్నాయని, టీడీపీ నాయకులు వర్గ విభేదాల వల్ల గొడవ పడుతున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. మండలంలో టీడీపీలో వర్గ విభేదాలు లేవని, మా పార్టీ కార్యకర్తలు గొడవ పడలేదని స్పష్టం చేశారు. గిట్టనివాళ్లు టీడీపీ కార్యకర్తలపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషి చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హాలహర్వి మండలంలో టీడీపీ జెండా ఎగరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ నాయకులు దిబ్బలింగ, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే జనబాట..

**– విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు**




**హాలహర్వి, జూన్ 02, ప్రభాతవార్త;** గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం బాపురం గ్రామంలో జనబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రతినెల తప్పనిసరిగా విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. బాపురం గ్రామంలో 30 ఇళ్లకు సోలార్ కనెక్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో సోలార్ కనెక్షన్లు బిగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్‌ను ఆదా చేయడానికే ప్రభుత్వం సోలార్ కనెక్షన్లు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్‌మెన్‌లు శ్రీనివాసులు, రంగన్న, హనుమంతు, వంశీ, బసవరాజు, గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి 300 క్వింటాళ్ళ జీలుగలు



**రుద్రవరం, జూన్ 2, ప్రభాతవార్త:** రుద్రవరం మండలానికి 300 కి ంటాళ్ళ జీలుగలు మంజూరైనట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఖరీఫ్‌లో వరి సాగుకు ముందు రైతులు జీలుగలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. జీలుగలతో పాటు 20 క్వింటాళ్ళ జనుము, వంద క్వింటాళ్ళ పిల్లిపెసర విత్తనాలు కూడ అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. మండలంలోని ఆసక్తిగల రైతులు వారి రైతుభరోసా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి తమపేర్లను నమోదుచేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# వెలుగోడులో గాలివాన భీభత్సం



**వెలుగోడు, జూన్ 2, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంమైంది. పట్టణంలోని ఇందిరానగర్ తదితర కాలనీలలో పలుచోట్ల చెట్లకొమ్మలు, విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. మండల పరిధిలోని వేల్పనూరు, బోయరేవుల గ్రామాలలో చెట్లు పడిపోవడంతో పాటు విద్యుత్ తీగలు తెగిపోయాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తల చర్యలో భాగంగా ఏఈ రవీంద్రనాయక్ తమ సిబ్బందితో కలిసి వెంటనే విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. పడిపోయిన విద్యుత్ స్థంబాల స్థానంలో కొత్త స్థంభాలు ఏర్పాటు చేసి విద్యుత సరఫరాను పునరుద్దరించారు. పెద్ద ప్రమాదం నుండి విద్యుత్ అధికారులు ప్రజలను కాపాడారని పలువరు అభినంధించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.. విస్తృత ప్రచారంలో ప్రిన్సిపాల్



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** ఇటీవలె నూతనంగా నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా భాధ్యతలు చేపట్టిన డా.డి.నాగన్న ప్రతి జూనియర్ కళాశాల వద్దకు వెళ్ళి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, మిడుతూరులోని ఏపి మోడల్ కాలేజి, ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో టీసీలు తీసుకుంటున్న విద్యార్థులతో, ప్రిన్సిపాల్ వారితో ఆయన మాట్లాడుతు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన బోధన సిబ్బంది, ప్రయోగశాలలు, మంచి గ్రంధాలయ సౌకర్యం, డిజిటల్ క్లాసు రూములు కంప్యూటర్ ట్యాబులు, వర్చువల్ క్లాసులు, కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆయన విద్యార్థులకు సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఏకంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి అంటూ ప్రచారం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో హింది అధ్యాపకులు కె.ఖాజా హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ ఆసిఫ్ బాష, కమలాకర్, రేవంత్ కుమార్ పాల్గొన్నారు.

# 69 వ రోజుకు చేరుకున్న నీటి ముంపు భాధితుల దీక్షలు




**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు కోసం శ్రీశైలం భూనిర్వాసితుల 32 మంది బలిదానాలు ప్రభుత్వానికి కనపడడంలేదని 98 జీవో ప్రకారం న్యాయంగా ఇవ్వాల్సిన ఉద్యోగావకాశాలు కల్పించాలని 69 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ముంపు భాదితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీవో భవనం వద్ద చేపట్టిన రిలే దీక్షలో వారు మాట్లాడుతు కేవలం 205 లస్కర్ పోష్టులు మాత్రమే ఇవ్వాల్సి ఉందని, దీనిపై ప్రభుత్వానికి ఎలాంటి ఆర్తిక భారం పడదని రిటైర్డ్ అయిన వారి స్థానలలో భర్తీ చేయవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయన్న, శైలజ, రమాదేవి, మురళీ, సాహెబ్‌ఖాన్, రామకృష్ణ, రంగయ్య తదతరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

**– హెచ్ఎం సుధాకర్‌బాబు – నూతన హెచ్ఎంను సన్మానించిన ఉపాధ్యాయులు**



**ఆదోనిలీగల్, జూన్ 02, ప్రభాతవార్త;** 2000 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పురపాలక ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం బోధిస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు డా.ఎస్. సుధాకర్‌బాబు, ఇదే పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్ఎం సుధాకర్‌బాబు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు, నాణ్యమైన విద్యాబోధన, భోజనం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అందర్‌పేట బాలికల ఉర్దూ పురపాలక ఉన్నత పాఠశాల హెచ్ఎం అలీమ్‌సిద్ధికీ, కిలిచినపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉరుకుందప్ప, ఉపాధ్యాయులు ప్రసాద్, ప్రహ్లాద్, కళ్యాణి, రమేష్‌రావు, నిరంజన్‌కుమార్, సురేష్, వెంకటేష్, గురు, బసవరాజు, విజయ్, జుబేర్, వీరచంద్రయాదవ్, భీమరాజు, జయరాం తదితరులు పాల్గొన్నారు. నూతన హెచ్ఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణ**

**గడివేముల, జూన్ 02, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెసరవాయి గ్రామంలో 825, గడివేముల గ్రామంలో 612 రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను తహసీల్దార్ వెంకటరమణ, పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణ, మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వారు వివరించారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ షణ్ముఖరెడ్డి, వడ్డు లక్ష్మీదేవి, వీఆర్వో వెంకటకృష్ణుడు, వీఆర్ఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**మంత్రాలయం, జూన్ 02, ప్రభాతవార్త;** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ అధికారులు మంగళవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు రీ సర్వే డీటీ సరస్వతమ్మ చేతులమీదుగా ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామంలో సుమారు 4463 ఎకరాల భూములు ఉండగా 1382 మంది రైతులకు ఈ పుస్తకాలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఆనంద్, రమేష్, భాగ్యరాజు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం



**మంత్రాలయం, జూన్ 02, ప్రభాతవార్త;** మండల పరిధిలోని ఎం.తాండ గ్రామానికి చెందిన పదవీ విరమణ పొందిన ఉద్యోగి వెంకటప్పను గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేసి పదవీ విరమణ చేయడంతో గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలు వేసి సత్కరించారు. భవిష్యత్‌లో భగవంతుడు వెంకటప్ప కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో కాపాడాలని వారు కోరారు.

# పారిశుద్ధ్య పనులు ముమ్మరం..

**: సజ్జలగుడ్డం గ్రామంలో పూడికతీత పనులు..**



**సజ్జలగుడ్డం(కోసిగి), జూన్ 2, ప్రభాతవార్త :** మండలంలోని సజ్జలగుడ్డం గ్రామం పలు సమస్యలతో సతమవుతున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులు గ్రామంలో పారిశుద్ధ్యపనులు ముమ్మరం చేసారు..గ్రామంలో నెలకున్న సమస్యలపై గ్రామంలోని యువత నిరసన గళం విప్పగా స్పందించిన అధికారులుడిప్యూటి ఎంపిడీవో ఈశ్వరయ్య స్వామి మంగళవారం గ్రామాన్ని సందర్శించారు.. గ్రామంలోని ప్రధాన మురుగు కాలువల్లో పేరుకునిపోయిన మురుగును తొలగించేలా చర్యలు చేపట్టారు.. పంచాయతీ క్లాప్ మిత్రుల సహాయంతో శుభ్రం చేయించారు. మంచినీటి సమస్య తలెత్తకుండా గ్రామంలో ఉండే మంచినీటి బోర్లను మరమ్మత్తులు చేపడుతామన్నారు.. అలాగే గ్రామంలో శిథిలావస్తుకు చేరుకున్న పైఅంతస్థు మంచినీటి ట్యాంకుకు మరమ్మత్తుల చేసేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్యస్వామితెలిపారు.. ఇందుకు సంబంధించి సజ్జలగుడ్డం గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు అవసరమైన నిధులు లక్ష రూపాయలనుమండల నిధుల నుండి మంజూరు చేయించి పనులను చేపడుతామన్నారు.. ఈయన వెంట మాజీ సర్పంచ్ కురువ మల్లికార్జునరెడ్డి,గ్రామ కార్యదర్శి వినోద్‌నాయక్, గ్రామప్రజలు పాల్గొన్నారు..

# దివ్యాంగుల పిల్లల గుర్తింపుపై ప్రత్యేక సర్వే..

**కోసిగి, జూన్ 2, ప్రభాతవార్త :** దివ్యాంగుల పిల్లలను గుర్తించి వారికి వారి పరిధిలో చదువు చెప్పేలా ఏర్పాటు చేసి ప్రత్యేక పాఠశాలలో చేర్పించేందు మండల స్థాయిలోసర్వేను చేపట్టినట్లు ఐఈఆర్‌పి టీచర్ భాగ్యలక్ష్మి తెలిపారు..బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక టీచర్లుప్రతి గ్రామాన్ని సందర్శించి మానసిక, వికలాంగత్వం కలిగిన పిల్లలను గుర్తించడం జరుగుతుందన్నారు..మండల విద్యాధికారులుఎంఈవో-1 బాలయ్య, ఎంఈవో-2 శ్రీనివాసుల సహకారంతో ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టినట్లు తెలిపారు.. ముఖ్యంగా గ్రామసచివాయాలు, అంగన్‌వాడి కేంద్రాలను సంప్రదించి సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్నఉపకరణాలు, బోధన సామాగ్రి, ఎస్కార్ట్, రవాణా, ఉపకార వేతనం, ఇంటిస్థాయిలోని విద్య, ఇతర సదుపాయాలు గురించితెలియచేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం, స్కూల్ బ్యాగులు బెల్టులు, బట్టలు పుస్తకాలు, బూట్లు,ఆటల ద్వారా బొమ్మల ద్వారా సైగల ద్వారా ప్రత్యేక విద్యను అందించడం జరుగుతుందన్నారు.. ఇక ఫిజియోథెరపి, స్పీచ్‌థెరపి,సులభంగా రాత పరీక్షలు, బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు..బడి బయట ఉన్నఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి 6 సంవత్సరాల నుండి 18 ఏళ్ల వయసు వారిని ప్రత్యేకంగా వారి ఇంటి వద్దనే గుర్తించివారికి అందుబాటులో ఉండే పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు..కావున తల్లిదండ్రులు బాధ్యతతో తమ పిల్లలను ప్రత్యేక అవసరాల బడిలో చేర్పించాలని కోరారు..

# ఎండబెట్ట తట్టుకునే పంటలను సాగుచేసుకోవాలి

**– ఏవో మహేశ్వర్‌రెడ్డి**



**పాములపాడు, జూన్ 2, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎండబెట్ట తట్టుకునే పంటలవైపు మొగ్గుచూపాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎల్‌నినోకు సంబంధించిన బ్రోచర్ పుస్తకాన్ని విడుదల చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం నుండి వర్షపాతం తక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని ఎల్‌నినో ప్రభావం నుండి భూమిని ఎలా కాపాడుకోవాలి పాములపాడు మండలంలో వరిసాగుచేసే రైతులకు ముందస్తుగా వర్షపాతంపై సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు. అందువల్ల వరిపంట సాగుకంటే మినుము, పెసర, మొక్కజొన్న, సజ్జ, కొర్ర, కంది, పత్తి వంటి పంటలను సాగుచేసుకోవడం వల్ల ఎండబెట్ట తట్టుకునే అవకాశం ఉందని ఈ పంటల ద్వారా కూడ రైతులు అధికదిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈవో చరణ్, విఏఏ రమేష్, ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జీ సయ్యద్ బాష, ఎఫ్ఎంటి నజీర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అలిమా, సుల్తానా, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్షణగా స్పీడ్ బ్రేకర్లు



**రుద్రవరం, జూన్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్షణగా స్పీడ్ బ్రేకర్లను ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంగళవారం ఆళ్లగడ్డ అహోబిలం ప్రధాన రహదారిలో నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రక్షణగా స్పీడ్ బ్రేకర్లను ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వాహనదారులు స్పీడ్ బ్రేకర్లను అనుసరించి అతివేగంగా ప్రయాణించకుండా నివారించి వారి ప్రాణాలకు కూడ రక్షణగా ఉంటాయని వారు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**హొళగుంద, జూన్ 02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో సాయి బన్నతాత దర్గాలో గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెదాడన్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే హొళగుంద పోలీసుల(సెల్ నం. 9121101161)ను సంప్రదించాలని తెలిపారు.

04 page 3_04 page 3.qxd 03-06-2026 AM 12:06 Page 1



# నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు : మాజీ ఎమ్మెల్యేలు

: అధిక సంఖ్యలో హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

బనగానపల్లె, జూన్ 2 ప్రభాతవార్త:



మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి మొక్కుబడి కార్యక్రమాన్ని బనగానపల్లె సీనియర్ సాక్షి పత్రిక రిపోర్టర్ గుండం సర్వేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కుబడి కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు మరియు అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గుండం సర్వేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించి, అమ్మవారి ఆశీస్సులతో కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన విందు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, మిల్కీ రెడ్డి నారాయణరెడ్డి, గుండం రాజేష్ రెడ్డి, జిల్లెళ్ల శంకర్ రెడ్డి, అంబటి రవి రెడ్డి, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, కిషోర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన గుండం సర్వేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

# జిల్లా వైద్యాధికారిని అడ్డుకున్న గ్రామ నాయకులు..

- ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలపై నిలదీసిన ప్రజలు..
- ఆసుప్రతిలో మందులు కొరత, కాన్పులుకు కాసులు అంటూ ఫిర్యాదు..



కోసిగి, జూన్ 2, ప్రభాతవార్త :
కోసిగి ప్రాథమిక కేంద్రాన్ని తనిఖీ చేసేందుకు వచ్చిన జిల్లా వైద్యాధికారి(డిఎం అండ్ హెచ్‌వో) కామేశ ్వర ప్రసాద్‌ను కోసిగిలోని గ్రామ నాయకులు అడ్డుకున్నారు..ఆయన పయణి స్తున్న కారుకు అడ్డంగా నిలబడి సమస్యలను వినాలని డిమాండ్ చేసారు.. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో కాస్త గందరగోళం ఏర్పడింది.. చివరికి కిందికి దిగిన జిల్లా వైద్యాధికారికి ఆసుపత్రిలో నెలకున్న పలు సమస్యలను వివరించారు..ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో సౌకర్యాలు లేవన్నారు.. రోగి ఆసుపత్రికి వస్తే తిరిగి కోలుకోలేని స్థితికి చేరేలా ఉందన్నారు.. ఆసుపత్రిలోని మందులు బయటకు వెళ్తున్నాయని, కాన్పుల కోసం కాసులను డిమాండ్ చేస్తున్నారని తెలిపారు..అంతేకాక వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తున్నారో తెలియదని, ఆరోగ్య కార్యకర్తలురోగులకు అందుబాటులో ఉండడం లేదనా ్నరు..ఆసుపత్రిలో డాక్టరు ్ల సకాలంలో లేకపోవడంతో వైద్యం అందించేవారే లేరని,ప్రాథమిక వైద్యశాల స్థాయిని పెంచాలని డిమాండ్ చేసారు..గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బంది తిరగడం లేదని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను కోసిగి ఆసుపత్రికి తీసుకురాకుండా ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు అటు ఆదోనికి, ఇటు ఎమ్మిగనూరుకు తీసుకెళ్తి,వారి ఆరోగ్యాలను హరిస్తున్నారని తెలిపారు..టీబికి, ఆస్మకు, కిడ్నిలకు సంబందించిన వైద్యం అందడం లేదని, టీబికి సంబందించిన మాత్రలు, టీబీ సిబ్బంది అసలు కనిపించడం లేదని, కోసిగి ఆసుపత్రిలపై ప్రత్యేక శ్రద్ద తీసుకుని సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేసారు.. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఓ ముస్లీం మహిళకు సంబందించి ఆమె భర్త తనకు న్యాయం చేయాలని జిల్లా వైద్యాధికారిని కోరారు.. స్పందించిన డిఎంఅండ్‌హెచ్‌వో కామేశ్వం ప్రసాద్ కోసిగి ఆసుపత్రిలో నెలకున్న సమస్యలను యుద్ద ప్రాతిపధికానా పరిష్కారి స్తామన్నారు.. రోగులకు అందుబాటులో ఉండే డాక్టర ్లను నియమించేలా చర్యలు తీసుకుం టామని చెప్పడంతో ఆగ్రహించిన గ్రామ నాయకులు శాంతించారు..

# చిన్నారులు స్కేటింగ్ చేయడం సంతోషంగా ఉంది

: మాజీ మంత్రి బుగ్గన



డోన్ జూన్ 2 ప్రభాతవార్త :
డోన్ పట్టణంలో చిన్నారులు స్కేటింగ్ ప్రాక్టీస్ చేయడం చూస్తుంటే డోన్ ప్రజల్లో చైతన్యం వచ్చిందని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు మంగళవారం రైల్వే స్టేషన్ రోడ్డు నందు మార్నింగ్ వాక్ చేయడానికి వెళ్లగా గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేపట్టిన గాంధీ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు అతి సుందరంగా రోడ్డు తయారు చేసినందుకు ఆ రోడ్డుపై చిన్నారులకు స్కేటింగ్ స్కేటింగ్ ప్రాక్టీస్ చేయించడానికి ఉపాధ్యాయుల కూడా ముందుకు వచ్చి పిల్లలకి అవేర్నెస్ కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా తన హాయంలో చేపట్టిన ప్రతి పని ప్రజలకు ఉపయోగపడే పనులు చేసాం అందులో భాగంగా బుగ్గన మార్గ్ నందు మార్నింగ్ వాకింగ్ చేయడం చాలా హ్యాపీగా ఉందని అందులో చిన్నారులైతేనేమి పెద్దవారైతే నేని హ్యాపీగా వాకింగ్ చేస్తూ వెళ్తుండడం చాలా హ్యాపీగా ఉందని పేర్కొన్నారు అనంతరం చిన్నారులతో ముచ్చటించి చిన్నారులకు స్కేటింగ్ నేర్పించే ఉపాధ్యాయులతో కూడా ముచ్చటించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు తన హాయంలో చేపట్టిన ప్రతి పని శాశ్వతంగా నిలిచాలనేదే తన తపనని మార్నింగ్ వాక్ లో పాల్గొన్న వైసీపీ నాయకులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సప్త శైల రాజేష్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ మల్లికార్జున రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆర్ట్ రమణ వడ్డే నారాయణస్వామి వడ్డే రంగస్వామి ఫారెస్ట్ మోలాలి గడ్డం సురేష్ మిట్ట రవికుమార్ క్వాలిటీ అబ్దుల్లా పూజారి వంశీ కటిక మహేష్ భాస్కర్ పెయింటర్ వెంకటేష్ రవి గౌడు ఎరుకల సుధాకర్ పాలుట్ల రఘురాం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కురువలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

: కర్నూలు జిల్లా కురువ సంఘం.



కర్నూలు సీటీ జూన్ 2 ప్రభాతవార్త :
ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామంలో కురువ నాగేష్‌పై వాల్మీకి నాయకులు జరిపిన దాడిని కర్నూలు జిల్లా కురువ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని సంఘం నాయకులు పిరికిపందల చర్యగా అభివర్ణించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించాలని, విభేదాలు మరియు విద్వేషాలను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. వాల్మీకి సోదరులు అగ్రవర్ణాల ప్రభావానికి లోనుకాకుండా, పరస్పర గౌరవం మరియు సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. మీకు దమ్ముంటే మేము ఎమిటో చూపిస్తామని కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కే రంగస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధనుంజయ కె.టి. ఉరుకుంద, పిల్లిగుండ్ల నాగన్న, గార్లదిన్నే రామాంజినేయులు, బి. వెంకటేశ్వర్లు, బి. రామకృష్ణ, బి. సి. తిరుపాలు,దైవందిన్నే ఈరన్న పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి నామినేటెడ్ పదవి

: మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఆత్మకూరు జూన్ 2 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి కార్యకర్తకు పార్టీ నామినేటెడ్ పదవులు అవకాశాలు ఉంటాయని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డిలు అన్నారు . ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కుందూరు శివారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శిగా నియమించడంపై శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్తను శిల్ప భువనేశ్వర్ రెడ్డిని పూలమాలలతో శాలువాలతో మర్యాదపూర్వకంగా కలిసి కుందూరు శివారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా కుందూరు శివారెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలపై కీలక రాజకీయాలు చేపట్టే విధంగా అవకాశం కల్పించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పార్టీ అధిష్టానం పెద్దలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వీరి వెంట మండల అధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి కృష్ణాపురం వైసిపి మండల యువ నాయకుడు లక్ష్మీ రెడ్డి బి.ఆర్. రామచంద్ర రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వసతి గృహాల్లో మొక్కల నాటండి

: ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఏర్పాట్లు

కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :




స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలు, నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటు తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని విద్యాసంస్థలను పర్యావరణ హిత కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు చేసి విద్యుత్ స్వయం సమృద్ధిని సాధించాలని, పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మియావాకి విధానంలో హైడెన్సిటీ, అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. డ్వామా గుర్తించిన 13 విద్యాసంస్థల్లో పావు ఎకరా విస్తీర్ణంలో ఏడు లేయర్ల విధానంలో సుమారు 1,625 మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలను జూన్ 5న నాటేందుకు చర్యలు చేపట్టాలని డ్వామా పీడీ నరసింహారెడ్డిని ఆదేశించారు. అలాగే ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ శాఖల విద్యాసంస్థల్లో అవసరాలకు అనుగుణంగా ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వ్యర్థాలు, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు, గ్రే వాటర్ పిట్లు, కిచెన్ వేస్ట్ పిట్ల ఏర్పాటు అవసరానికి అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. ఈ పనుల్లో సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, దోమతెరలు, తాగునీరు తదితర సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు. విద్యార్థులు వసతి గృహాలకు చేరుకునేలోపు తాగునీరు, మరుగుదొడ్ల వ్యవస్థలకు సంబంధించిన మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్‌ను ఆదేశించారు. ఇతర వసతి గృహాలు, పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాల కల్పనపై డీపీఓ భాస్కర్ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వసతి గృహాల్లో చాలా కాలంగా ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిని అవసరమైతే మార్పులు చేయాలని బీసీ వెల్ఫేర్ అధికారికి సూచించారు. తాగునీటి నమూనాలను తరచుగా పరీక్షించడంతో పాటు వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది విద్యార్థులతో సత్సంబంధాలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్, అడిషనల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రఘు, డీపీఓ భాస్కర్, నెడ్‌క్యాప్ డీఓ వీరేంద్ర, ఏపీఆర్‌జేసీ కోఆర్డినేటర్, నెట్ జీరో జిల్లా కోఆర్డినేటర్లు గంగాధర్, పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క పేర్లు ఓటర్ జాబితాలు ఉండేలా చూడాలి.

ఆదోని జూన్ 2 ప్రభాతవార్త :



ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్క ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండే విధంగా పార్టీ ఇన్చార్జీలు నాయకులు చూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం అమరావతిలో సీఎం కార్యాలయం నందు సార్ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సార్ ) పై తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన వర్క్‌షాప్‌లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్క్‌షాప్‌లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు పాల్గొని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అనుసరించాల్సిన కార్యాచరణపై మార్గదర్శకాలు స్వీకరించారు. కర్నూలు జిల్లాలో కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు.

# ప్రజల సంక్షేమం కంటే.. ప్రచారానికే అధిక ప్రాధాన్యత ..!



కర్నూలు అర్బన్, జూన్ 2 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేడు సూపర్ ఫ్లాప్‌గా మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్‌వీ మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, పేద ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను వెంటనే నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ప్రభుత్వ పనితీరును నిశితంగా గమనిస్తున్నారని, హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగితే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వైఎస్ఆర్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటుందని ఎస్వీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, కూటమి ప్రభుత్వం అమలు చేయని హామీలపై పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 4న కూటమి మేనిఫెస్టో ప్రతుల దహనం, జూన్ 8 మరియు 9 తేదీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# తాగడానికి నీళ్లు అందించండి.. ఎమ్మెల్యే సారు

: డబ్బులు పెట్టి నీళ్ల తాగలేము

ఆదోని జూన్ 2 ప్రభాతవార్త :



ఆదోని మండలంలోని పెద్ద పెండేకల్లు గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రతరంగా మారుతుంది తాగడానికి నీళ్ల లేక గ్రామస్తులు నానా తండాలు పడుతున్నారు, ఇతర గ్రామాల నుండి మినరల్ వాటర్ ను గ్రామస్తులు 15 రూపాయలకు కొనుక్కొని తాగుతున్న దౌర్భాగ్య పరిస్థితి ఆ గ్రామంలో నెలకొంది, డబ్బులు పెట్టి కొన్న పోటీపడి కొనాల్సిందే, గత నెల రోజుల క్రితం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తెర్నేకల్ గ్రామానికి వెళుతున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా బిందెలతో నిరసన తెలిపారు, స్పందించిన పార్థసారథి వెంటనే పెద్ద పెండేకల్లు గ్రామానికి నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు, ఆదేశించిన అనంతరం గ్రామంలో దాదాపు సంవత్సరం పాటు చెత్తచెదారం, క్రీము, కీటకాలతో నిండి ఉన్న ట్యాంకు శుభ్రపరచకుండా నీటిని విడుదల చేయడంతో గ్రామస్తులు ఆ నీటిని వృధాగా వదిలేశారు, ఇక మరుసటి రోజు నీరు వస్తాయని ఆలోచన ప్రజల్లో ఉన్నప్పటికీ దాదాపు నెల రోజులైనా గ్రామంలోకి నీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, ఇంకా చేసేదేమీ లేక యధావిధిగా మినరల్ వాటర్ ను కొనుక్కొని తాగడం ప్రారంభించారు, ఇక నీటిని పొదుపుగా వాడుకోవడం ఒక బిందె నాలుగు రోజులు వచ్చేటట్టు నీళ్ల తాగడం వారికి పరిపాటిగా మారింది, ఇక చేసేది లేక ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు గ్రామంలో వాడుకోవడానికి ప్రవహిస్తున్న నీటిని తాగి ఎముకలు కీళ్ల వ్యాధులకు గురవుతున్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు నీరుని అందించాలని వేడుకుంటున్నారు

# అవినీతిని రూపుమాపేందుకు ప్రజలు సహకరించాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, జూన్ 2, ప్రభాతవార్తః



కర్నూలు నగరపాలక సంస్థలో అవినీతిని సమూలంగా రూపు మాపేందుకు ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. రెవిన్యూ విభాగంలో ఆస్తిపన్ను, విఎల్‌టి విధింపు, పన్ను సవరణ, పేరు మార్పు తదితర సేవలతో పాటు పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్ ప్రజారోగ్య, జనన-మరణ ధృవీకరణ పత్రాల జారీ వంటి విభాగంలోనైనా సేవలు కోసం ఎవరైనా అధికారి లేదా ఉద్యోగి డబ్బు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ టోల్‌ఫ్రీ నం.18004259766కు లేదా నేరుగా కమిషనర్ సెల్ నం.8106228899కు కాల్, ఎస్ఎంఎస్ లేదా వాటా ్సప్ సందేశం పంపి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అవసరమైతే ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను సేవల కోసం ఎవరికి డబ్బులు చెల్లించవద్దని అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.

# ఆరు అవార్డులతో మెరిసిన కేఎంసీ విద్యార్థిని




కర్నూల్ హాస్పిటల్ జూన్ 2 ప్రభాతవార్త :
ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వార్షిక స్నాతకోత్సవంలో కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ పెరిగెల నమ్రత ఆరు రాష్ట్రస్థాయి అవార్డులు, బంగారు పతకాలు అందుకొని విశేష ప్రతిభ చాటారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నమ్రతకు ఉత్తమ మహిళా విద్యార్థిని, ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిని సహా మెడిసిన్ విభాగంలో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించినందుకు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించాయి. ఆమె విజయం కర్నూలు మెడికల్ కాలేజీకి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో ఎండి పీడియాట్రిక్స్ చదువుతున్న డాక్టర్ నమ్రత, భవిష్యత్తులో బాలల నాడీ వైద్య నిపుణురాలిగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఆమె విజయంపై అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# బి ఎల్ ఏలు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి, జూన్ 2,ప్రభాతవార్త :
సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ లు), పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి ఓటరు జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. స్థానిక వెల్దుర్తి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వెల్దుర్తి మండలానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ, సర్ కార్యక్రమంలో భాగంగా దాదాపు నెల రోజుల పాటు గ్రామాలు, పట్టణ వార్డుల్లో ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు మరింత అప్రమత్తంగా, చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, న్యూట్రల్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడి వారి వివరాలను సేకరించాలని, బూత్ లెవల్ అధికారులతో కలిసి సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. బూత్ లెవల్ ఏజెంట్లు చేసే చిన్న పొరపాటు కూడా పార్టీకి తీరని నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు, జిల్లా కమిటీ నాయకులు సమీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి , నాయకులు మల్లేపల్లి వెంకటేశ్వర రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జున రెడ్డి, మాధవ స్వామి,రాధాకృష్ణారెడ్డి,పత్తికొండ నియోజకవర్గం వైకాపా యూత్ అధ్యక్షులు నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు సిద్ధనగట్టు ముని, మాజీ సర్పంచులు, మైనారిటీ నాయకులు గట్టు ఆరిఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

